
కాలాంతవేళ
శశిశ్రీ వచన కావ్యం



# కాలాంతవేళ

**శశిశ్రీ వచన కావ్యం**

# *KAALAANTHAVELA*

# కాలాంతవేళ

## ***శశిశ్రీ వచన కావ్యం***

ఈ పుస్తక ముద్రణ ఖర్చులో కొంత **పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,** హైదరాబాద్ వారి ఆర్థిక సాయంతో ముద్రితమైంది.

*మొదటి ముద్రణ : జూలై, 2009*
*ప్రతులు : 1000*

*ముఖచిత్రం, పేజినేషన్ : సి. నాగార్జున, 9441040285*
*డిటిపి : టి.వీరనారాయణ రావు, 9440 591 530*

*వెల : 50/-*

***ప్రతులకు :***
*శశిశ్రీ*
*1-778(2ఎ), జర్నలిస్టు కాలనీ,*
*ద్వారకా నగర్, కడప -516004. ఎ.పి.,*
*సెల్ నం : 09347410689, 09989913818*

*విశాలాంధ్ర బుక్ హౌస్,*
*బ్యాంక్ వీధి, హైదరాబాద్ మరియు బ్రాంచీలు*

***ముద్రణ :***
*నేత్రం పబ్లికేషన్స్,*
*1-778(2ఎ), జర్నలిస్టు కాలనీ,*
*ద్వారకా నగర్, కడప -516004. ఎ.పి.,*
*సెల్ నం : 09347410689, 09989913818*

# కవన సూచిక


| | |
|---|---|
| కాలాంత వేళ | 1 |
| నాగరికత | 12 |
| నిజమెత్తిన జయధ్వజం | 13 |
| పొద్దు పొడిచిన పల్లెలో | 16 |
| ముందుచూపు | 20 |
| సున్న చుట్టుకునే జీవితం | 24 |
| పల్లె తల్లి... పట్నం తండ్రి | 27 |
| నాలుగు గోడలు... పైకప్పు కాదు | 28 |
| తల్లి వేరు | 31 |
| మాగ్నా కార్టా | 33 |
| జన్మ రహస్యం | 35 |
| కొత్తరుచి | 36 |
| వెదుక్కో | 37 |
| తేడా | 39 |
| మట్టికి నోరు లేకపోతేనేం | 40 |
| ఆధిపత్య పోరు | 42 |
| కవి సమయం | 43 |
| వర్ష వైనం | 45 |
| మాకోసం ఒకసారి... | 48 |
| రాజకీయం | 50 |
| స్వగతం | 52 |
| మైలపడిన తల్లులు ! | 55 |
| పరిమళించే చెమట | 57 |
| అబద్ధం | 58 |
| చూపున్న చేతులు | 59 |
| రహదారి | 59 |
| విముక్తి పోరాటం | 60 |
| దారి తప్పిన పిల్లలు | 61 |
| కాపరి | 62 |
| అహమేవ | 63 |
| నేను చూశాను | 65 |
| దేశభక్తి | 67 |
| నైజం...., చిరంజీవులు... | 70 |
| రేచీకటి రహస్యం | 71 |
| స్మృతి గీతం | 74 |
| సర్వధారి ఉగాది | 80 |
| ఉంటే... | 83 |
| జాగ్రత్త | 84 |
| వేచి ఉండక తప్పదు | 86 |
| రంగుల రహస్యం | 87 |
| శిరసెత్తే కవిత్వం | 89 |
| భూమి స్వప్నం కోసం | 92 |
| మళ్ళీ గుర్తుకొచ్చిన తల్లి ఊరు | 95 |
| చదువురాని సూర్యుడు | 98 |
| కల సాకారం | 101 |
| రైతుకిచ్చిన మాట | 102 |
| సమీక్షించుకుందాం రండి ! | 103 |
| మందే వసంతం | 105 |
| ఎవరు అల్పజీవులు | 109 |

## కాలాంత వేళ

**వర్తమానం :**

చూస్తుంటే
ఇదంతా 'భూమి గుండ్రం కథ'లానే వుంది!
బతకడం కోసం జీవించేవి
మానవేతర జీవులే కదా!
సముద్రంలో పుట్టిన అలలు
సముద్రంలోనే కన్నుమూస్తాయన్నట్లు
బుద్ధిజీవులకు
ఎందుకు అంటుకుంది ఈ తత్త్వం?

రేపటి కోసం
నేటిని పారబోసుకోవడం
"మబ్బుల్లో నీళ్ళు చూసి
బానల్లో నీళ్ళు పారబోయడం" కాదా!?
అవసరాలు తీర్చుకోవాల్సిన వాడు
విలాసాలకు 'దోట్లు'* వేస్తే
విలాపాలే కదా బతుకు?
తండ్రుల పుట్టుక
పిల్లలకు డబ్బు దస్కం
భద్రం చేసి పెట్టేందుకేనా?

---

* *చెట్టు కొమ్మనించి ఆకులు కోసేందుకు వాడే పొడువాటి కర్ర కొడవలి.*

భవిష్యత్తు పేర్తో
కళ్ళ ముందు, కాళ్ళ ముందున్న
వర్తమానం కాలదన్నుకోవడం
ఏ ప్రస్థానం కోసం?
పశుపక్ష్యాదుల్లో కానీ
మనుష్యుల్లో కానీ
పిల్లలకు తిండిపెట్టడం
చూసినవాళ్ళే కానీ
తల్లిదండ్రులకు అన్నం
పెట్టే దృశ్యాలు అరుదే కదా!
పుటలు వదులైన
పుస్తకాల్ని
ఎందరు గట్టి చేస్తారు?
రెక్కలు మొలిచేదే
తీరాలకు
ఎగిరిపోవడానికే కదా
అంటారు పిల్లలైనా... గువ్వలైనా;
పండుటాకుల్ని
మళ్ళీ కొమ్మలకు
చేర్చినా శ్వాసించవు అంటారు;

క్రచ్ సెంటర్లో బాల్యం
రెసిడెన్సి స్కూల్లో చదువు
దేశం కాని దేశంలో
డాలర్లు రాల్చే కొలువు
నిబద్ధంగా చూయించిన మీకు

వృద్ధాశ్రమాల్లో కాక
ఇంకెక్కడ చోటిప్పిస్తారు?
తల్లి పేగు మరచిపోకుండ
వుండనే వున్నాయి-
మదర్స్ డే దినం!
ఫాదర్స్ డే దినం!!
ఈ అన్ని దినాలు
చేయకపోయినా
నమ్మకంగా పాటిస్తారు
ఇద్దరికి కలిపి
పేరెంట్స్ డే దినం!
చాలా జాగ్రత్తగా
కొరియర్లో
పుష్పగుచ్ఛంతో పాటు
రంగుల గ్రీటింగ్స్ కార్డు
సమర్పించుకుంటారు!
విషయం సీరియస్ అయితే
నిర్వాహకుల వద్ద వుండనే వున్నాయి
మొబయిల్ ఫోన్ నెంబర్లు!
ఇదంతా వింటుంటే
ఎక్కడో తల్లిపేగు
కాలుతున్న వాసన వేస్తూందా?
మొదట్లో అలానే వుంటుంది!

ఆకలితో కాక,
కన్న ప్రేమతో
పేగులు కాలడం
కన్నీళ్ళతో చల్లార్చుకోవడం
నెమ్మదిగా అలవాటు అవుతుంది!

**భూతకాలం :**

ఎంతో వద్దు
నాలుగు పదుల ఏళ్ళ వెనిక్కి పోయి
కుటుంబ దృశ్యం చూస్తూ
శేషం లేకుండా
ఈ అవశేష జీవితం
రెప్పల తడిలో పచ్చ చేసుకుంటూ
గాలి గాల్లో కలిసిపోయేంత వరకు
ఎదురు చూసి
వెనుతిరగకుండా
శరీరం విడిచి పైకి తేలిపోండి
ఇప్పుడిప్పుడే
ఈ వ్యక్తి కుటుంబాలపై
సమిష్టి కుటుంబ పతాకాలు
ఎగరవు?

గుర్తు చేసుకోండి!
మెల్లగా... నెమ్మదిగా
మూడు పదుల ఏళ్ళ వెనక్కి పోండి!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=636**